కార్పొరేట్ల కోసం బీజేపీ దుష్ట చర్యలు

- అడ్డుకోకపోతే వనరులు విధ్వంసమే...
- చింతపల్లి వారపు సంతలో ఎన్నికల ప్రచార సభలో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజన ప్రాంతంలోని సహజ సిద్ధ వనరులని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు అటవీ సంరక్షణ చట్టాన్ని కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం సవరించిందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం చింతపల్లి వారపు సంతలో ఇండియా కూటమి అభ్యర్థులైన అరకు ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనరస పాడేరు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి శతక బుల్లిబాబు ల తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు చింతపల్లి వచ్చిన ఆమె స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుండి సిపిఎం కాంగ్రెస్ సిపిఐ ఆమ్ ఆద్మీ పార్టీల శ్రేణులతో కలిసి సంత బయలు మీదుగా పాత బస్టాండు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడాకార్పొరేటర్లు దోచుకోవడానికి ఆదివాసీ హక్కులను దెబ్బతీస్తున్న బిజెపి, దానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న టిడిపి, వైసిపిఅనూ ఓడించి, ఆదివాసీ హక్కులను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఆదివాసులకు ఉన్న ప్రత్యేక గ్రామసభ హక్కును తొలగించి, బాక్సైట్, హైడల్ పవర్ ప్రాజెక్టుల పేరుతో అదాని వంటి వారి ప్రవేశానికి అవకాశం కల్పించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల కోసం చట్టబద్ధమైన గ్రామ సభ హక్కును మోడీ ప్రభుత్వం కాల రాసింద న్నారు. అభివృద్ధి పేరుతో భూములు లాక్కోవాలని చూస్తున్నారని ఆరోపించారు. అటవీ ప్రాంతంలోని సహజ వనరులు, సంపదను కార్పొరేట్లు సర్వనాశనం చేయడానికి గిరిజన గుండెలపై కుంపటిలా కూర్చోవాలని కార్పొరేట్ లు చూస్తున్నారన్నారు. కోర్టు తీర్పును అడ్డం పెట్టుకొని జీఓ 3 ప్రకారం వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలును అడ్డుపడిందన్నారు. ఉద్యోగాల కల్పనలో గిరిజనులు రిజర్వేషన్ సౌకర్యం కోల్పోతారాని ఆవేదన వ్యక్తం చేశారు.

ట్రయిల్ లోనే మోడీ ఆదివాసీ హక్కులపై దాడి చేస్తున్నారని, సినిమా చూపిస్తామంటుంటే తమ బతుకులు ఏమవుతాయోనని గిరిజనులు భయపడు తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేస్తుంటే, గిరిజనులకు రిజర్వేషన్లు వర్తించవని, ఉద్యోగ అవకాశాలు ఉండవని, ప్రభుత్వ ఉద్యోగాలను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మార్చుతుంటే ఆదివాసీ యువత భవిష్యత్ ఏంటని ప్రశ్నించారు. అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు నిధులు విడుదల చేయడంలేదన్నారు. మణిపూర్ లో డబుల్ ఇంజన్ సర్కారు క్రిస్టియన్ గిరిజనులపై ఏడాదిగా దాడులకు దిగుతొందన్నారు. ఆదివాసీ హక్కులపై చేస్తున్న బిజెపి దాడులను ప్రశ్నించ కుండా, కేసుల భయంతో జైల్లో పెడతారన్న భయంతో వైసిపి, టిడిపి మౌనంగా ఉన్నాయన్నారు. ఈ సభలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, జిల్లా కార్యదర్శి లోకనాథం, బోనంగి చిన్నయ్య పడాల్, పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవి, గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, శాంతి, కొయ్యూరు మండల కార్యదర్శి సూరిబాబు, సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, చింతపల్లి మండల కార్యదర్శి పోతురాజు, ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు, కాంగ్రెస్ నాయకుడు పార్టీ సీనియర్ నాయకుడు, చింతపల్లి మాజీ సర్పంచ్ కంకిపాటి వీరన్న పడాల్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్, గోపీనాథ్, సూరిబాబు ఆద్మీ జిల్లా అధ్యక్షుడు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు.. అభివృద్ధి, సంక్షేమాలకు చోటు

స్టార్ క్యాంపెనర్లుగా తాజంగి, కిటుముల సర్పంచ్‌లు మహేశ్వరి, రమణమ్మ.

విశాలాంధ్ర-చింతపల్లి : ఫ్యాను గుర్తుకు ఓటు అభివృద్ధి, సంక్షేమాలకు చోటు అని స్టార్ క్యాంపెనర్లుగా ఉన్న వైకాపా తాజంగి, కిటుముల సర్పంచ్‌లు వంతల మహేశ్వరి, గెమ్మేల రమణమ్మలు అన్నారు. ఆ రెండు పంచాయతీల పరిధిలోని గ్రామాలలో స్టార్ క్యాంపెనర్లుగా సుడిగాలి పర్యటన చేస్తున్నవారు పార్టీ శ్రేణులతో కలిసి అరకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మ తనుజారాణి, పాడేరు శాసనసభ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుల విజయానికి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం గోడపత్రికలను, వైకాపా అమలు చేసిన, అమలు చేయబోయే పథకాల కరపత్రాలను ఓటర్లకు చూపుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. అరకు పార్లమెంట్, పాడేరు శాసనసభ స్థానాలలో వైకాపా అభ్యర్థులను గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని, అందుకోసం వైకాపా బలపరిచిన గుమ్మ తనుజా రాణి, మత్స్యరాస విశ్వేశ్వర రాజు లను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు, తాజంగి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోరాబు అంగద రావు, పంచాయతీ వార్డు సభ్యుడు కిల్లో సదాశివ, వంతల బాబురావు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో మహిళకు గాయాలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వడ్డిగూడెం కాలనీ నుండి రాజుపేట కాలనీకి తిరిగి వస్తుండగా సచివాలయం దగ్గరలో ఉన్న మర్రిచెట్టుకు తేనెపట్టు ఉండటంతో అదే దారిలో వస్తున్న నానాల్లరపు ముత్తమ్మ ను అతను భర్త నాలారపు గణేష్ ను తేనెటీగలు దాడి చేసినవి దాడిలో ముత్తమ్మ కు తీవ్రంగా తేనెటీగలు కరవడంతో స్పృహతప్పిదారిలో పడిపోయింది ఆమెను మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఆపరేటర్ గణిత్రి నరసింహారావు సహకారంతో ఆమెను హాస్పిటల్ చేర్చడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అనిల్ ప్రథమ చికిత్స నిర్వహించి వైద్యం చేసి ఆమెను కోతులు గుట్ట హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

ప్రజల గొంతు అసెంబ్లీ, పార్లమెంట్లకు చేరాలి

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.రవి

విశాలాంధ్ర-దేవీపట్నం : పోలవరం నిర్వాసితుల, పేదలు బలహీన వర్గాల కోసం పనిచేసే ఇండియా బ్లాక్ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. రవి పిలుపు నిచ్చారు. బుధవారం నాడు ఇందుకూరు, శరభవరం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పర్యటించి సిపిఎం అభ్యర్థులు గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం రక్షించడంలో సిపిఎం పాత్ర చాలా కీలకమైంది అన్నారు. పేదల కోసం, బడుగు బలహీనవర్గాలకి ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నేడు బిజెపి తెలుగుదేశం జనసేన కూటమి మరియు వైఎస్ఆర్సిపి పార్టీలు ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ నిధులు కోత విధిస్తున్నారని విమర్శించారు. దీనివలన వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. పేదల కోసం నికరంగా పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులు లోతా రామారావు, పాసిపెంట అప్పలనర్స లకు సుత్తి కొడవల నక్షత్ర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిరంతరం ఉద్యోగ, కార్మిక, వ్యవసాయ కార్మిక పేదల కోసం పనిచేసే ఉద్యమకారులను అసెంబ్లీ పార్లమెంట్లకు పంపిస్తే చట్ట సభల్లో పేదల సమస్యలపై చర్చ జరుగుతుందని కోరారు. దానివలన పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పోలవరం నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయడంలో ఎన్డీఏ కూటమి, వైఎస్ఆర్సిపి పార్టీలు వైఫల్యం చెందినవారు. నేటికీ నిర్వాసిత కాలనీలో సమస్యలు పుంకాను పుంకాలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూమికి భూమి, నష్ట పరిహారం ఇవ్వడంలోను, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వడంలోనూ నిర్వాసిత యువతీ యువకులకు ఉపాధి కల్పించడంలోనూ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని తెలిపారు. కాబట్టి జగన్ మోహన్ రెడ్డి, మోడీ ప్రభుత్వం విధానాలను తిప్పుకొట్టే విధంగా ప్రజలు చైతన్య వంతులు కావాలని కోరారు. తప్పుడు విధానాలు అమలు చేస్తున్న పార్టీలు ప్రజలు ముందుకు రావాలని చూస్తున్నాయని వాటిని చీత్తు చిత్తిగా ఓడించాలని కోరారు. ప్రజా సమస్యలపై పనిచేస్తే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జి వెంకట్రావు, పి.రామకృష్ణ, వి.సాయిబాబు, ఏ శ్యామల రాణి, జి.సూర్యకిరణ్, జె.గోపి, కె విజయలక్ష్మి, బుల్లెమ్మా, బేబీ చంటి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టు కెమెరాలు

సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

విశాలాంధ్ర-రంపచోదవరం : ఈనెల 13వ తారీకున జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రతి పోలింగ్ కేంద్రములో వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని 53 రంపచోదవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు బియల్‌ఓకు శిక్షణ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. ఈసందర్భంగా రంపచోదవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 13వ తారీఖున జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన 399 పోలింగ్ కేంద్రాలలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి రెండు వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వెబ్‌కాస్టింగ్ కెమెరలు ఏవిధంగా ఉపయో గించాలో పూర్తిస్థాయిలో శిక్షణ పొంది పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలని పోలింగ్ బూత్‌స్థాయి అధికారులను ఆయన తెలియజేయడం జరిగింది. ఇక్కడ తీసుకున్న వెబ్ కాస్టింగ్ కెమెరాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసి ఎన్నికల అనంతరం తిరిగి హ్యాండ్ వార్ చేయాలని ఆయన తెలిపారు. ఈ వెబ్ కాస్ట్ కెమెరాలు ఆన్లైన్, ఆఫ్లైన్లో కూడా ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ వెబ్‌కాస్టు కెమెరాల శిక్షణలో ఏమైనా సమస్యలు ఉన్న ఎడల వెంటనే తెలియజేయాలని బూత్‌స్థాయి అధికారులను రిటర్నింగ్ అధికారి తెలియజేయడం జరిగింది. 399 పోలింగ్ కేంద్రాలకు సంబం ధించిన పోలింగ్ బూత్‌స్థాయి అధికారులు ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ ఏ.కృష్ణజ్యోతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విగ్నేష్, నగేష్, వీఆర్వోలు ఎన్నికలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పోలింగ్ బూత్‌స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవ్వా... జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించు

వైకాపా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-చింతపల్లి : జగనన్న ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వైకాపా పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని గొందిపాకల పంచాయితీ సమ్మగిరి, తోట మామిడి, తాటి బంధ, గొందిపాకలు, రాజుపాకలు, చింతల వీధి, రాజుపాకల గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తెలుగు జాతీయ దినపత్రిక

ఏలేకరులు కావలెను

కావాల్సిన ప్రాంతం : కొయ్యూరు

సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి

7989138129,7386603589

ప్రశాంత ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు

విశాలాంధ్ర-పార్వతీపురం : సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల సమన్వయ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ విధానంలో బుధవారం జరిగింది. 13న జరిగే పోలింగ్‌కు సామగ్రి పంపిణీ, రవాణా, రూట్లు తదితర అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి లోపాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. పోలింగ్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చి సామగ్రి అప్పగించే సమయంలో నిర్దేశిత ఫారాలు, సామగ్రిని ఖచ్చితంగా తనిఖీ చేసి తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూంలలో ఇవిఎం ను భద్రపరచుటలో జాగ్రత్తలు వహించాలని ఆయన స్పష్టం చేశారు. బందోబస్తు, సిబ్బందిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవడం వంటి అంశాలలో స్పష్టమైన కార్యాచరణ ఉండాలని ఆయన చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ మెహర్ద, పార్లమెంటరీ నియోజకవర్గ పోలీసు పరిశీలకులు నయీం ముస్తఫా మన్సూరి, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, కంట్రోల్ రూం ఇన్ ఛార్జ్, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రిసెప్షన్, కౌంటింగు సెంటర్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర,పార్వతీపురం/గరుగుబిల్లి: ఉద్యాన కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లనుజిల్లా ఎన్నికల అధికారయిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి అరకు పార్లమెంటు నియోజకవర్గంతో పాటు పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల రిసీవింగు రిసెప్షను సెంటర్ల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూం లను, ఓట్ల లెక్కింపు గదులను, కంట్రోల్ రూం, మీడియా సెంటర్ ఏర్పాటు చేయాల్సిన వివిధ విభాగాలను నిశితంగా పరిశీలించారు.అనంతరం ఉద్యాన కళాశాల సమావేశమందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ శాఖలకు కేటాయించిన పనుల పురోగతిని సమీక్ష చేశారు. రెవెన్యూ, పోలీసు, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖల అధికారులకు వారికి అప్పగించిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో జాయింటు కలెక్టర్ మరియు సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోభిక, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు , రహదారులు భవనాలు శాఖ ఇంజినీరింగ్ అధికారి ఎస్ వేణుగోపాల రావు, డి.ఆర్.డి.ఎ. పిడి సత్యంనాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-సీతంపేట : 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు కొరకు సిద్ధం చేస్తున్న ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు. ఈ సందర్భంగా డిడి అన్నదొరై మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం బన్సల్ వారి అదేశములు మేరకు 2024 ఏప్రిల్‌లో విడుదలయిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో పరీక్ష తప్పిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు బాలికలకు హడ్డుబంగి, బాలురకు మల్లి పాఠశాలల్లో ప్రారంభించారు. విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు 24.05.2024 నుండి జరగనున్న నేపథ్యంలో పరీక్షలుకు విద్యార్థులు బాగా చదువుతున్నారని శిక్షణ తరగతులు చెబుతున్న ఉపాధ్యాయులు వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలపడం జరిగిందన్నారు. వీరితో పాటు ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయుడు, కోటీబాబు, చిరంజీవులు, రాములమ్మ, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, సునీత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను ఎస్పీ సందర్శన

విశాలాంధ్ర-కురుపాం : మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్ కురుపాం నియోజకవర్గం, కురుపాం మండలంలోని కిచ్చాడ, కురుపాం గ్రామలలోని పోలింగ్ స్టేషన్లు సందర్శించారు. పోలింగ్ స్టేషన్ల భవనాలను సందర్శించి వాటి స్థితిగతులు, మౌలిక వసతులు, విద్యుత్, రవాణా, భద్రతపరమైన ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈపోలింగ్ స్టేషన్లను ఎస్పీతో పాటుగా పాలకొండ డిఎస్పీ వి.కృష్ణారావు, ఎల్విన్పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

శత్రుచర్ల సూచన... వైరిచర్ల వ్యూహం...

- దత్తి ధైర్యంతో విజయంవైపు దూసుకుపోతున్న తెలుగుదేశం అభ్యర్థి తోయక జగదీశ్వరి
- తమ ప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డను గెలిపించి తీరుతాం

విశాలాంధ్ర-పార్వతీపురం:పార్వతీపురం మన్యం జిల్లాలోనికురుపాం నియోజకవర్గంలో మూడు దశాబ్దాల తర్వాత తెలుగుదేశం పార్టీ మళ్లీ అఖండ విజయం సాధించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్పష్టంగా కనిపిస్తుంది. రాజకీయ కురువృద్ధుడు, మాజీమంత్రి శత్రుచర్ల విజయ రామరాజు సూచనలు, ఉత్సాహవంతమైన యువ వ్యూహకర్త, కురుపాం రాజబిడ్డ వైరిచర్ల వీరేష్ దేవ్, కేడర్ ధైర్యంతో ముందుకు దూసుకుపోయేల ధైర్యంకలిగిస్తున్న నియోజకవర్గ వ్యూహ ప్రతి వ్యూహాలు తెలిసే దత్తి లక్ష్మణరావు వాక్చాతుర్యం కలిసి తెలుగు దేశంపార్టీ ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరిని గెలిపించేందుకు నియోజక వర్గ క్యాడర్ అంతా కలిసికట్టుగా పనిచేస్తున్నారు. సుస్థిర రాజకీయ ప్రస్థానంగల వైరిచర్ల వారసుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన వీరేష్ చంద్ర దేవ్ అతి చిన్న వయసులోనే నియోజకవర్గంలో ప్రజలతోపాటు, తెలుగుదేశం పార్టి అధిష్ఠానం ప్రశంశలు అనతికాలంలోనే అందుకున్నారు. కురుపాంలో బలమైన ప్రతి పక్ష ఎంఎల్ఏ అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణిని ఎదుర్కొనేందుకు వీరేష్ దేవ్ నిరంతరం కష్టపడి పనిచేస్తూ అభ్యర్థి గెలుపు తన భుజస్కందాలపై వేసుకున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల నాయకులతో సమాలోచనలు చేస్తూ నిరంతర వ్యూహంతో అంచెలంచెలుగా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్నారు. కాలికి చక్రాలు కట్టుకునేలా ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వరి,ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతల విజయం కోసం నిరంతర వ్యూహంతో, ఎప్పటికప్పుడు శత్రుచర్ల విజయరామరాజు సూచనలు, సలహాలు స్వీకరించి పసుపు సైన్యాన్ని ముందుకు నడిపిస్తు న్నారు. ఎవరికి టికెట్ ఖరారు చేసినా గెలుపు బాధ్యత తనదేనంటూ సుదీర్ఘ పోరాటంచేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దత్తిలక్ష్మణరావు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలు శిరసావహించి తన సీనియారిటీ, పనితనానికి మరింత పదును పెట్టి సమన్వయంతో పని చేస్తూ తన వాక్పటిమతో కేడర్లో ఉత్సాహ వంతమైన ధైర్యం నింపుతూ ముప్పై ఏళ్ల విజయం తిరిగి సాధించేందుకు దూసుకు పోతున్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో బూత్ మేనేజ్మెంట్, పోల్ మేనేజ్మెంట్, అధికార పార్టీ వ్యతిరేకతను ఆకట్టుకునే విధంగా నిరంతరం కేడర్‌కు సూచిస్తున్నారు. గత అనుభవాలకు పదును పెడుతున్నారు.అఖండ విజయం లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా మాజాతాపు పిల్ల జగదీశ్వరని, ఆమెను గెలిపిస్తే గిరిజనులకు పూర్తి న్యాయం జరుగుతుందని గిరిజన ప్రాంతాల్లోని ఓటర్లు సిద్దంగా ఉన్నారు. రాజకీయ చాణుక్యుడు, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ప్రతిపాదించి ,తనరాజకీయ వారసురాలు అంటూ ప్రకటించిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరిని గెలిపించుకోవాలనే సానుభూతి ప్రచారం మన్యం ప్రజలలో జోరందు కుంది. నామినేషన్ రోజున ఐదు మండలాల్లో నుంచి పోటాపోటీగా పాల్గొని కురుపాం పసుపు మయం చేయడమే నిదర్శనం అని చెప్పుకోవచ్చు. అంతే కాకుండా నాగూరు(కురుపాం నియోజక వర్గంలో తొలి విజయం సాధించిన అడ్డాకుల లక్ష్మనాయుడు మనవరాలు కావటంతో మరింత ఆదరణ లభించింది.ఐదు మండలాల్లో కన్వీనర్లు , నాయకులు కార్యకర్తలతో అత్యంత స్నేహ పూర్వకంగా ఉంటూ మైదానంలో ఆదరణసొంతం చేసుకున్నారు జగదీశ్వరి. అంతేకాకుండా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా చాపకింద నీరులా జగదీశ్వరి విజయదుందుభి మోగించేందుకు శ్రమిస్తున్నారు.మన్యం జిల్లాలో మన్యం ప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డ ఎంఎల్ఏగా గెలిచేందుకు టీడీపీ, జనసేన, బీజేపి పార్టీలనాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలు, యువతీయువకులు సైతం కృషి చేస్తున్నారు.

దోనుబాయి పీహెచ్‌సీని డీఎంఓ సందర్శన

విశాలాంధ్ర-సీతంపేట: మన్యం ప్రాంతంలో వ్యాదులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్‌మోహనరావు ఆదేశించారు. ఈమేరకు ఆయన మండలంలో దోనుబాయి పిహెచ్సి మంగళవారం తనిఖీ చేశారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి జ్వరాలు ఏమేరకు నమోదు అవుతున్నాయో పరిశీలించారు. జ్వర లక్షణాలున్న వారికి సత్వరమే రక్తపూతలు సేకరించి నివేదికలు తెలియజేయాలన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువులలో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే హైరిస్క్‌గా పరిగణించి తగు చికిత్స అందించి పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాల్లో ఎవరికైనా జ్వర లక్షణాలు ఉంటే జాప్యం చేయక వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి మలేరియా, డెంగ్యూగా గుర్తిస్తే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. రక్తహీనత నివారణపై ఎక్కువగా దృష్టి సారించాలన్నారు.ఆశ కార్యకర్తలు వారి పరిధిలో గల గర్భిణీలు, బాలింతలు కిల్కారి వాయిస్ సందేశాన్ని వినేలా చూడాలన్నారు. గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు పక్కాగా చేపట్టి మలేరియా డెంగ్యూ తదితర జ్వరాలు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, వైద్యాధికారి డాక్టర్ జి.గిరీష , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-సీతంపేట : సంచాలకులు ఉపాధి మరియు శిక్షణ శాఖ విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశానుసారం ఆగస్టు నెల 2024- 25 సంవత్సరం ప్రభుత్వ ఐటిఐ సీతంపేట పార్వతీపురం జిల్లా ఈ దిగువన పేర్కొన్న వివిధ ట్రేడుల్లో 1 ఎలక్ట్రీషియన్, 2పిట్టర్ 3ఎలక్ట్రిషన్ మెకానిక్ 4వెల్డర్ 5కంప్యూటర్ ఆపరేటర్ మరియు ప్రోగ్రమింగ్ అసిస్టెంట్6 డ్రెస్ మేకింగ్ ట్రేడుల్లో ఏర్పాటు చేసిన సీట్లు భర్తీ కొరకు ఆసక్తి గల షెడ్యూల్ తెగల విద్యార్థులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మూటక గోపాల కృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.%ఉఅ.ఖజా.స్రశీజ.ఱఅ% వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు తేదీ09-05-2024 నుండి10-06-2024 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు, దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మెరిట్ విద్యార్థులు మాత్రమే ఆన్లైన్లో కనిపిస్తాయని తెలిపారు. వెరిఫికేషన్కు ఈ దిగున తెలిపిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలన్నారు 10 మార్కులు జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, ఈడబ్ల్యూఎస్, ఆధార్ కార్డు పాస్ ఫోటోలతో హాజరవ్వాలి అన్నారు. పూర్తి వివరాలు నిమిత్తం ఈదిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు, సందర్శించాలన్నారు. 7579062449- 9390063881- 9441930405- 9491134464.

ఈనెల 13న ఎన్నికల రోజున లోకల్ హాలిడే

విశాలాంధ్ర-పార్వతీపురం : సాధారణ ఎన్నికల సందర్భంగా ఈనెల 13న స్థానిక సెలవును (లోకల్ హాలిడే) ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారయిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రతీపౌరుడు తన ఓటు హక్కు వినియోగించుకునేందుకు జీతంతో కూడిన సెలవును జిల్లాలో ప్రకటించారు. నెగోషియాబుల్ ఇన్స్ట్రుమెంటేషన్ చట్టం కిందకూడా ఇదివర్తిస్తుందనితెలిపారు. అందరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనారోగ్యంతో ఏఎస్సై మృతి

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎన్ కుసులన్న దొర అనారోగ్యంతో మృతిచెందారు. ఏప్రియల్ 29 వ తేదిన ఫిట్స్ రావడంతో కాకినాడ మెడిలైఫ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఈరోజు ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఎస్సై డి. శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఈయన చింతూరు పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తుండుగా ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఈయనది ఏజెన్సీ గంగవరం మండలం లొద్దుపాలెం గ్రామం ప్రస్తుతం అన్నవరంలో నివాసం ఉంటున్నారు.

టీడీపి ప్రచార సభలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని అప్పయ్యపేట, బుడ్డిపేట, పెదబోగిల, సీతా నగరం, కాశాపేట, దయానిధిపురంలో మంగళవారం టీడీపి ఉమ్మడిఅభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కొత్తపల్లి గీతలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ ఉమ్మడి కూటమి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు. విజయ్ చంద్రకు ఆయా గ్రామాల్లో బ్రహ్మరథం పట్టారు.మేళతాళాలతో, డప్పులతో, తప్పెట గుళ్ళతో, మందుగుండు సామాగ్రితో ఘన స్వాగతం పలికారు. టీడీపీ ఉమ్మడి కూటమి అమలుచేయనున్న మ్యానిఫెస్టో చూసి ఓట్లు వేయాలని కోరారు. టీడీపి అదినేత చంద్రబాబు నాయుడును తెప్పించు కుందామని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు టీడీపీ ఉమ్మడి కూటమితోనే సాధ్యమని చెప్పారు. ఈకార్యక్రమంలో టీడీపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, సాల హరిగోపాల్, భానుప్రసాద్, సబ్బాన శ్రీను, బుడితి శ్రీను, చింతాడ సత్యనారాయణ, సబ్బాన గోపాల్,తేరేజమ్మ గరికయ్య, కె.అరవింద్ కుమార్, ఇజ్జాడ రాంబాబు, సూరిబాబు, మీసాల వెంకటరమణ, నారాయణ రావు, రామకృష్ణ, చిన్న, సాల సతీష్, బొమ్మినాయుని లక్ష్మణరావు, వాకాడ పారి నాయుడు, దాసరి సింహాచలం, బొమ్మినాయిని లక్ష్మణరావు, తెంటు వెంకట అప్పలనాయుడు, తేలుశేఖర్, బొన్నాడ సత్యనారాయణ, బోగిశంకరరావు, రెడ్డి సింహాచలంనాయుడు, గొట్టాపు అప్పారావు, వాకాడ పారినాయుడు, తెంటురామారావు, సాయి,సింహాచలం,బలగ శ్రీనివాస రావు, శంకరరావు, మూడడ్ల శంకరరావు, సోమిరెడ్డి రమేష్, కొల్లి సురేష్,ఉడమల సూర్యనారాయణ, భాస్కరరావు, కె.రామకృష్ణ నాయుడు, నాగభూషణరావు, జక్కుపకీరునాయుడు, మద్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ, యోగేశ్వరరావు, బర్ల వెంకటరమణ, ధనంజయ, వాసు, తేలు తిరుపతి,జగన్నాథం, ఎస్ సతీష్, వంజరాపు గుంపస్వామి,జనసేన మండల అధ్యక్షులు పి శ్రీనివాసరావు, పైల సత్యనారాయణ, ధనంజయ, రమేష్ సత్యనారాయణ, దాసరి సాయి తదితర టీడీపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అప్పయ్యపేటలో ఎడ్ల బండిపై ప్రచారాన్ని నిర్వహించారు. సీతానగరం హనుమాన్ కూడలి నుండి పెదబోగిల వరకు రోడ్ షో నిర్వహించారు.

ఎన్డీఏ, ఇండియా కూటమిల ప్రచార హోరు.. అధికార వైకాపా బేజారు..!

ఎన్డీఏ కూటమి తెదేపా అభ్యర్థి గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : ఎన్డీఏ, ఇండియా కూటమిలతో పాటు బహుజన్ సమాజ్ పార్టీలు బుధవారం చింతపల్లి వారపు సంతలో రోడ్ షోలతో ప్రచారాన్ని హోరెత్తించారు. ఒకవైపు ఎన్డీఏ కూటమి బలపరిచిన తెదేపా అభ్యర్థి గిడ్డి ఈశ్వరి, మరోవైపు ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం పార్టీ అరకు ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనరస, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శతక బుల్లిబాబు, ఇంకో పక్క బహుజన సమాజ్ పార్టీ అరకు పార్లమెంట్, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థులు వారం అవస్య లహరి, సుర్ల అప్పారావు లు రోడ్ షోలు నిర్వహించారు. ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా సిపిఎం పార్టీ పోలిట్

బ్యూరో సభ్యురాలు బృందాకరత్ చింతపల్లి విచ్చేసి రోడ్ షోలో పాల్గొనడంతో పాటు స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ప్రసంగించారు.

ఎన్డీఏ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి రోడ్ షో కు తెదేపా బీజేపీ జనసేన పార్టీల శ్రేణులు అధికంగా రావడంతో చింతపల్లి వారపు సంత పసుపు మయమైంది. వీరితోపాటు పాడేరు నియోజకవర్గం సమాజ్ వాది పార్టీ అభ్యర్థి రాంబాబు, స్వతంత్రులు అడపా విష్ణుమూర్తి, మౌనిక, డొంకాడ శివప్రసాద్ ప్రచారం నిర్వహించడంతో చింతపల్లి వారపు సంత ఎన్నికల ప్రచారాలతో హోరెత్తింది.

ఏపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కొత్తపల్లి గీత

విశాలాంధ్ర-వై.రామవరం : మంగళవారం జోరు వానంలో ప్రచారం నిర్వహించిన అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత అంతే హుషారుతో బుధవారం మండుటెండలోనూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రంపచోడవరం నియోజవర్గం వై.రామవరం మండలంలో కొత్తపల్లి గీత రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిని మిరియాల శిరీషాదేవితో కలిసి గీత ఇంటింటికీ తిరిగారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ ఏపీలో ఇసుక, భూ, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతున్నాయంటూ జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పి దానినీ అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు నాలుగు రేటట్లు పెరిగాయని, మద్యం పేరుతో పేదలకు విషాన్ని విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విష మద్యం తాగి రాష్ట్రంలో 35లక్షల మంది అనారోగ్య బారిన పడ్డారని, 30వేల మందికి పైగానే మృతి చెందారని ఆరోపించారు. ఏపీలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైపోతే ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారంలో ఉంటూ జే బ్రాండ్ పెట్టారని దుయ్యబట్టారు. మద్యం దుకాణాల్లో నగదు తప్ప డిజిటల్ పేమెంట్లు ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు. తొమ్మిది సార్లు విద్యుత్ బిల్లుల్ని పెంచి, చెత్తపైనా పన్ను వేసి చెత్తగా మిగిలారని ఎద్దేవా చేశారు. 60నెలల పాటు అనుక్షణం దోపిడీకి పాల్పడ్డారని, ఓటు అనే ఆయుధంతోనే జగన్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఏపీ ప్రజల బాగు కోసం నేనున్నానంటూ పవన్ కల్యాణ్ ముందుకొచ్చి కూటమి ఏర్పాటు చేశారని, చారిత్రక కూటమి ఏర్పాటైందని, వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిదే విజయం ఖాయమని ప్రజలనుద్దేశించి కొత్తపల్లి గీత స్పష్టం చేశారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి

సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

విశాలాంధ్ర-రంపచోడవరం : ఈనెల 13వ తారీఖున జరగ జరగబోవు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించే అధికారులు సిబ్బంది వారికి నచ్చిన అభ్యర్థులకు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ స్కూల్లో ఎన్నికల విధులకు నియమించిన సిబ్బందికి, అధికారులకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్న పక్రియను రిటర్నింగ్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన 434 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం జరిగిందని అదేవిధంగా ఇతర జిల్లాల నుండి 58 మంది, పాడేరు నుండి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ను ఉపయోగించుకోవడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించే

అధికారులకు సిబ్బందికి వారి అర్హతలు బట్టి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు ఏవి రమణ, కృష్ణజ్యోతి, నజీముల్లా, నాగమణి, నాగరాజు, సత్యనారాయణ, సత్య సులోచన,డిప్యూటీ తాసిల్దారులు శ్రీధర్. బి రాజు,శివ, రవీంద్రబాబు, ఎ. సత్యనారాయణ, స్వామి, విశ్వనాథ్, సరిత, వీరభద్రరావు,బాలాజీ, వీరభద్రరావు, సీనియర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు,ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అసమర్థత పాలనలో అధోగతిపాలు

ముమ్వా ఆధ్వర్యంలో కూటమి జోరు

విశాలాంధ్ర-ఎటపాక : వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నాశనం అయిందని అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ముమ్వ శ్రీనివాస్ అన్నారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ముమ్వ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోజురోజుకు కూటమి జోరు పెరిగిపోతుంది. కూటమి విజయమే ధ్యేయంగా ప్రతిరోజు, నిత్యం ప్రజలతో ఉంటూ, వైసిపి పాలనలో వారు అనుభవించిన కష్టాలను ముమ్వా శ్రీనివాస్ తెలుసుకొని టీడీపీ పార్టీ అండగా ఉంటుందని, టీడీపీ అధినేత నారా చంద్రబాబు గెలుపు ఖాయమని, అన్ని వర్గాల ప్రజలకు కూటమి ద్వారా న్యాయం జరుగుతుంది అని భరోసా ఇచ్చారు.కూటమి

అభ్యర్థులైన అరకు బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత,రంపచోడవరం నియోజవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయానికి కాంక్షిస్తూ బుధవారం ఎటపాక ఎస్సీ కాలనీలో ముమ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముమ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అసమర్థత పాలన తో ఈ రాష్ట్రం చీకట్లోకి వెళ్లిపోయిందని,జగన్మోహన్ రెడ్డి అనే రాక్షసుడి పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు మీ ఓటు ద్వారా ఆయన ఆయన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని,సమర్థవంతమైన నాయకుడ్ని మీరే ఎన్నుకోవాలి అని, గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే నాయకుడైన చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మజీ జడ్పిటిసి కొరియర్ రవికుమార్,గ్రామపంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు,బీజేపీ నాయకులు మూడే సతీష్ కుమార్ నాయక్,టీడీపీ నాయకులు తుర్రం సూర్యం, కోడి కాంతారావు,పసుపులేటి రాంబాబు,పెద్దినేని వెంకటేశ్వరరావు, ఊకె ముత్తయ్య,ముమ్వా రాము,గోసుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి జోగారావు ఇంటింటి ప్రచారం

ఘనస్వాగతం పలుకుతున్న నేతలు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు

విశాలాంధ్ర-పార్వతీపురం/బలిజపేట : పార్వతీపురం మండలంలోని పలు గ్రామాల్లో, బలిజపేటమండలంలోని పలుగ్రామాల్లో వైయస్సార్సీపి ఎంఎల్ఏ అభ్యర్థి అలజింగి జోగారావు ముమ్మరంగా ప్రచారాన్ని బుదవారం నిర్వహించారు. గత 59నెలలో వైఎస్ఆర్సిపి అధినేత , సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలనుచూసి రెండుఓట్లను సీలింగు ఫ్యాన్ పై వేసి ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయాగ్రామాల్లో జోగారావుకు మహిళలు హారతులిచ్చి, కుంకుమ బొట్టును పెట్టి ఆశీర్వాదంలు అందజేసారు. మేళతాళాలతో, తప్పెట గుళ్ళతో ఊరేగింపుగా ప్రచారాన్ని నిర్వహించారు. పార్వతీపురం నియోజకవర్గంలో తాను గత ఐదేళ్లుగా చేసినఅభివృద్ధితోపాటు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అందజేసిన సేవలను గుర్తించి రెండోసారి తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో అయనతోపాటు జమ్మాన ప్రసన్న కుమార్, కొయ్యాన శ్రీదేవి, రంగుముద్రి రమాదేవి,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు, రిజైన్ చేసిన వాలంటీర్లు, గృహసారదులు పెద్దఎత్తున పాల్గొని జై జోగారావు,జై జగన్, జై వైఎస్ఆర్సీపీ అంటూ నినాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. అన్నిగ్రామాల్లో స్తానిక నేతలుకూడా రెండు పూటలా ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. ఎన్నికల ప్రచార వ్యవధి ఇంకా మూడు రోజులు మాత్రమే ఉండటంతోఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలు అభిమానులు ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తూ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నారు.

ఫ్యాన్‌కు ఓటేస్తే పేదలు, రైతులు బాగుపడతారు

విశాలాంధ్ర-విశాఖ సిటీ : విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ కి మద్దతుగా ఆయన సతీమణి ముళ్లపూడి నాగజ్యోతి, ముళ్ళపూడి శరత్, బుధవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 20, 21వ వార్డు ఈస్ట్ పాయింట్ కాలనీ, బీచ్ రోడ్ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా మహిళలకు ఆడపడుచులకు బొట్టుపెట్టి మరల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి తమ సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన 100 శాతం హామీలు నెరవేర్చి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా విశాఖ పరిపాల రాజధాని కావాలన్నా మరలా ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో 20 వవార్డు కార్పొరేటర్ ముమ్వల లక్ష్మి సురేష్, మండల అధ్యక్షుడు ముమ్వల సురేష్, 20 వ వార్డ్ వైసీపీ అధ్యక్షుడు రవికిరణ్ రెడ్డి,21 వ వార్డ్ వైసీపీ అధ్యక్షుడు మధు పాడ రవి కుమార్, ముళ్లపూడీ జ్ఞానీతా, గన్నమనేని పద్మ,,మందాడి రాధికా, నందిని సీతామహాలక్ష్మి, జి శ్రీదేవి,ఎం వి వి బాషా,,ఇన్చార్జిలు, డైరెక్టర్లు, చైర్మన్లు, మండల అధ్యక్షులు మండల ఇన్చార్జ్లు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోస్టల్ బ్యాలెట్

5వ రోజు 598 ఓట్లు నమోదు... రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో వి.అభిషేక్

విశాలాంధ్ర అరకులోయ రూరల్ : పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. కంట బొన్స్ గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీస్ సెంటర్లో ఐదవ రోజు 598 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అరకు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి .అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అరకు నియోజకవర్గంలో 516 మంది, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 53 మంది, జిల్లాలకు చెందిన వారు 29 మంది పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన చెప్పారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ పై ఏర్పాటు చేసిన ప్రణాళికను అధికారులకు వివరించారు. ప్రణాళిక ప్రకారం ఈవీఎంల పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి ప్రత్యేకంగా పంపిణీ సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఎస్‌డిసివి ఎస్ శర్మ, తాసిల్దార్ సుధాకర్, సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించండి మహా ప్రభో...

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పని చేస్తున్నట్టు వంటి సిబ్బంది కి గత 4నెలలు నుండి డిడిఓ పవర్ లేక ఇక్కడ పని చేస్తునట్టు వంటి సిబ్బందికి 4 నెలలు నుండి జీతభాత్యాలు లేక కుటుంబ పోషణకు రూమ్ రెంట్లకు ఈఎంఐ కటింగులకు ఆరోగ్య సమస్యల నిమిత్తం ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నామనీ, మేముపై అధికారులు అయినటువంటి డిప్యూటీ డిఎంహెచ్ఓ చింతూరు వారికీ ఏడిఎంహెచ్ఓ రంపచోడవరం వారికీ డిఎంహెచ్ ఓ పాడేరు వారికి ఐటిడిఏ పిఓ చింతూరు వారికీ ఇప్పటికే మెమోరాండం ఇవ్వటం జరిగిందనీ ఇప్పటివరుకు ఎవ్వరికి డిడిఓ పవర్ ఇవ్వకపోవటం వలన చాలా బాధాకరంగా బాధపడుతున్నారనీ కావున ఇప్పటి కైనా మా సమస్యను పైఅధికారులు అర్థం చేసుకొని మా జీతభాత్యాలు ఇప్పంచపలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలోసిబ్బంది భద్రకాళి పిహెచ్ఎన్, పున్నమ్మ హెచ్‌వి చంద్రమ్మ ఏఎన్ఎం శ్రీనివాస్ హెచ్‌ఏ సత్యనారాయణ హెచ్ ఏ, రత్తయ్య హెచ్ ఏ, పార్మసిస్ట్ ప్రియాంక, మీనా ఎల్ టి, శాంతిప్రియ ఎల్‌టి, లక్ష్మణరావు హెచ్ ఏ, సుబ్బమ్మ ఎస్ ఎన్ మంగ ఎస్ ఎన్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసేవారిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-గంగవరం : మాదిగలంతా కలసి అరకు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిని కొత్తపల్లి గీతకు రానున్న ఎన్నికలలో సంపూర్ణ మద్దతును అందించి రానున్న ఎన్నికలలో అరకు ఎంపీ గా గెలిపిస్తామని ఎమ్మార్పీఎస్ ఉత్తర కోస్తాంధ్ర అధ్యక్షుడు ముమ్మిడివరపు చిన సుబ్బారావు ముల్లేరులో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి మద్దతు తెలుపుతూ మాదిగలంతా ఏకమై ప్రధాని మోడి సహకారంతో దేశంలోనూ,రాష్ట్రంలోనూ అభివృద్ధి చేయగలిగే సమర్థత గల నాయకురాలు కొత్తపల్లి గీత కు అరకు నియోజకవర్గం పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థినిగా ప్రకటించడం మన అదృష్టంగా భావించాలని, మాదిగలంతా ఏకమై గిరిజన గ్రామాలలో ప్రచారంలో పాల్గొని అఖండ మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు . యువనాయకుడు చినబాబు ఆధ్వర్యంలో మాదిగ యువసేన సభ్యులంతా భారీగా పాల్గొని ఎన్నికల ప్రచార నినాదాలతో హోరెత్తించారు. అరకు ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత మీడియాతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులంతా కలసి ఎంపీ, ఎంఎల్ఏ అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా ప్రచారంలో పాల్గొని మా గెలుపుకు కృషిచేస్తున్నదుకు మంద కృష్ణ కి జిల్లానాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.

గెలిచి చూపిస్తా.. కాంగ్రెస్‌కు కనువిప్పు కలిగిస్తా...

ప్రచారాన్ని హెూరెత్తిస్తున్న స్వతంత్ర అభ్యర్థి సుబ్బారావు.

విశాలాంధ్ర-చింతపల్లి : గెలిచి చూపించి కాంగ్రెస్ పార్టీ కనువిప్పు కలిగిస్తానని పాడేరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి వంతల సుబ్బారావు అన్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న తనకు కాంగ్రెస్ పార్టీ నమ్మకద్రోహం చేయడంతో స్వతంత్ర అభ్యర్థి దగ్గర్లో దిగిన ఆయన గ్రామ గ్రామాన్ని గాక, వారపు సంతలలోనూ ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ప్రధాన పార్టీలకు వణుకు పుట్టేలా వేలాది మందితో ర్యాలీలు, ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా ఈ రాజకీయ పార్టీలు ఆదిమ జాతి తెగలను అణచివేసే కుట్రలు చేస్తున్నాయన్నారు. అందులో తాను కూడా బాధితుడిగా ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన తనకు ఆ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సాక్షాత్తు పిసిసి అధ్యక్షులే తన పేరు ఖరారు చేసి ఆఖరి నిమిషంలో తనకు ద్రోహం చేశారన్నారు. తమ జాతిని ఎదగనీయకుండా చేస్తున్న కాంగ్రెస్, వైకాపాలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు తమ జాతి ఏకమైందన్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో తమ సత్తా చూపించి కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలిగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ దోన్ను దొర భారీ ర్యాలీ

విశాలాంధ్ర-అనంతగిరి... తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ దోన్ను దొరతో కలిసి మండలంలోని దమ్ముకు కాశీపట్నం వారపు సంతల్లో భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి కేవలం చంద్రబాబుతో మాత్రమే సాధ్యపడుతుందని చెప్పారు వీధి రోడ్లను చూపించి తామే వేసామని దాంబికాలు పలుకుతున్నారని చెప్పారు రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు కూటం ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని చెప్పారు సూపర్ సిక్స్ పథకాలు ప్రజా ఆదరణ చొరగున్నాయని ప్రజలంతా వాటికి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు అదేవిధంగా కరపత్రాలు పంచి ప్రచారం చేశారు ప్రచారంలో భాగంగా కార్యకర్తలతో కలిసి ఇరువురు నాయకులు చేసి ప్రతి ఒక్కరిని ఉత్తేజపరిచారు ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ చిరంజీవి,బూర్జి లక్ష్మి,జన్ని అప్పారావు,బుజ్జి బాబు, నిర్మల, జంప్రంగి దేముడు, శివ, బిజెపి. నియోజకవర్గ కన్వీనర్ శెట్టి రాజు, బిజెపి ఎంపీటీసీ తమన్నా, జనసేన నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

50 మంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

విశాలాంధ్ర-సీలేరు : దారకొండ, సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు 50 మంది పురుషులు బుధవారం దారకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశారు. పురుషులు కుటుంబ నియంత్రణను స్వీకరించి, సంతోషకరమైన కుటుంబానికి పునాది వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దారకొండ వైద్యాధికారి హిమబిందుతో పాటు సీలేరు వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

విశాలాంధ్ర-ఎటపాక : రాష్ట్రా అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ పేర్కొన్నారు. బుధవారం ఎటపాక మండలం లోని గన్నవరం లో టీడీపీ ఇంటింటి ప్రచారం కంటే వివేకానంద, అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రన్ని అభివృద్ధి పదంలో నడవాలంటే టీడీపీ ప్రభుత్వం ఏర్పడాలాన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రజల్లో గుర్తుండి పోయాయాని, రానున్నా కాలంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష, ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ను ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.